సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
గురువారం 9 ఏప్రిల్ 2026

## కోట్ల వైద్యం కంటే...
## తల్లిపాలే గొప్పవి..!!



.....ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా మదర్ మిల్క్ బ్యాంక్ వార్షికోత్సవం

.....ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, సీఎస్ఆర్ ఫండ్స్ దాతలు

.....పాలు దానం చేస్తున్న మాతృమూర్తులకు పాదాభివందనాలు.. : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

.....కోట్లు విలువ చేసే వైద్యం కంటే తల్లిపాలు గొప్పవి..: ఎంపీ అంబికా

## మన ఖ్యాతిని పెంచేలా...
## మీ కర్తవ్యం ఉండాలి..!!




.....పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి..!!

....తమిళనాడు ఎలక్షన్ డ్యూటీ కి వెళ్లే హోంగార్డ్స్ కి విధులపై అవగాహన.

...ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలి...

....రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హోంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్ కుమార్

# అస్మిత రెడ్డికి అదృష్ట యోగం!



త్వరలో మంత్రివర్గంలో చోటు..?

శల్యపరీక్షలో భాగంగా బాబు తాడిపత్రి నియోజకవర్గం పర్యటన.

తదనంతరం పార్టీ కంచుకోటలో కుమారుడిని ఉంచే ప్రయత్నంలో బాబు.

యువశక్తితో లోకేష్ మంత్రివర్గాన్ని తయారుచేసే యత్నం.

వైకాపా నేతలను, ఆ ప్రభుత్వ విధానాలను దుయ్యపట్టే విద్యలో శ్రేణులను భాగస్వాముల చేస్తున్న బాబు.

తద్వారా వైకాపా పట్ల ప్రజల్లో అపరాధ భావం రావాలనే ఆలోచన.

(అనంతపురం డెస్క్ -- సీమవార్త ):

ఏమైనా చంద్రబాబు ..చంద్రబాబు నే...ఆయనకు ఆయనే సాటి..జీవిత చరమాంకంలో కుమారుల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు తల్లడిల్లడం సహజం..కురుక్షేత్ర సంగ్రామం లో శత్రువుల సంతూచూసేందుకు పొదిలో గల అస్త్రాలన్ని కౌరవ...పాండవులు సంధించినట్లు కుమారుడు లోకేష్ ఉన్నత భవిష్యత్ కోసం చంద్రబాబు శతధా అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. కాదేదీ కవితకు అనర్హం అన్నట్లు తన లక్ష్యసాధనలో భాగంగా ఆయన

- మిగతా3లో

## మండే ఎండలో.... కూలీలకు నీరు, నీడ తప్పనిసరి..!!

ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్.

బుక్కపట్నం సమీపంలోని కువ్వ కొండ ప్రాంతంలో ఉపాధి కూలీలతో కలెక్టర్ ముఖాముఖి.

నెల ముగిసే సమయానికి.. 19 లక్షల పని దినాలు పూర్తి కావాలి.





## ప్రజల కోసమే ప్రజల మధ్యన...
## పయ్యావుల ప్రజా దర్బార్..!!

....."ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహణ"

ఉరవకొండ ఏప్రిల్ 8 సీమ వార్త.





ఉరవకొండలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ఌ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రివర్యులకు తెలియపరిచారు. మంత్రి స్వయంగావారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించిన వెంటనే. ఫోన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రివర్యులు పేర్కొన్నారు.

## నారా లోకేష్ తో.. నిమ్మల విద్యా ధరణి భేటీ..!!

.....మంగళగిరిలో నారా లోకేష్‌ను కలిసిన.... గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.

గోరంట్ల ( మంగళగిరి) ఏప్రిల్ 8 సీమ వార్త

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యువ గళం అధినేత నారా లోకేష్‌ను బుధవారం గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరింత చురుకుగా పనిచేయాలని లోకేష్ సూచించినట్లు తెలిసింది.





# చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం- టీడీపీ నాయకులు





- అర్హులైన చేనేత,పవర్ లూమ్ కార్మికులకు ఉచిత కరెంట్ సబ్సిడీ యూనిట్లు
- పత్రికా కార్యాలయాలపై దాడులను ప్రజాస్వామ్యంపై దాడులుగా భావిస్తున్నాం.

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 08 సీమవార్త :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సహకారంతో ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అత్యంత వేగంగా దేశంలో ఉన్న 29 రాష్ట్రాల కంటే ఎక్కువ పెట్టుబడుల తేవడంలో దూసుకుపోతొందని తెలుగుదేశంపార్టీ నాయకులు తెలియజేశారు.ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెదేపా శ్రేణులకు,ఎన్డీఏ ప్రభుత్వం చేనేతలకు, మరియు పవర్లూమ్ కార్మికులకు ఉచిత కరెంట్ సబ్సిడీ యూనిట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ గతంలో చేనేత కార్మికులకు 100 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీ అదేవిధంగా పవర్లూమ్ కు 200 యూనిట్లు ఉచిత కరెంటు సబ్సిడీ వచ్చేదని ప్రస్తుతం చేనేతలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీతో,పాటు పవర్లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీని ఎన్డీఏ ప్రభుత్వం అందివ్వడం జరుగుతుందని తెలిపారు.కావున ప్రతి చేనేత పవర్ లూమ్ కార్మికులు తమ తమ సచివాలయాల్లోకి వెళ్లి కొత్తగా అర్జీ ఇచ్చి ఉచిత కరెంటుకు సబ్సిడీకి అర్హత పొందాలని,ప్రతి చేనేత మరియు పవర్లూమ్ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రంలో పూర్తిస్థాయిలో విఫలమైందని,వైసీపీ నాయకులు పత్రికా కార్యాలయలపై దాడులు చేయడం చూస్తే ప్రజాస్వామ్యంపై దాడి చేయడంగా భావించాల్సి వస్తోందని తెదేపా నాయకులు అన్నారు. పత్రికా కార్యాలయాలపై దాడులను తెలుగుదేశంపార్టీ పూర్తి స్థాయిలో ఖండిస్తోందని నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు.అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మట్టికరిపిస్తుందని ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జెండాను రెపరెపలాడిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదకర ప్రాంతాల తనిఖీలు

- ప్రమాదాలను నిలవరించే విధంగా తక్షణ చర్యలు... -- డిఎస్పి కెవి మహేష్





**లేపాక్షి ఏప్రిల్ 8 సీమా వార్త :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రమాదకర ప్రాంతా లను పోలీసులు, రవాణా, రోడ్లు భవ నాల శాఖ అధికా రులు సంయుక్తంగా క్షుణ్ణంగా పరిశీ లించారు. ఈ తనిఖీలలో డీఎస్పీ కేవీ మహేష్ , ఆర్టీవో కరుణాసాగర్ రెడ్డి, డీఈ గిడ్డయ్య, హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ ,ఏఈ సుజిత (ఆర్ అండ్ బి), లేపాక్షి ఎస్ఐ నరేంద్ర , నేషనల్ హైవే మెయిం టెనెన్స్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీ సందర్భంగా రహదా రిపై తరచుగా ప్రమా దాలు జరుగుతున్న పలు బ్లాక్ స్పాట్లు, ప్రమాద ప్రోన్ ప్రాంతా లు గుర్తించారు. ముఖ్యంగా రోడ్డు పరిస్థితులు, సరైన హెచ్చరిక బోర్డుల, వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం, ట్రాఫిక్ మలుపులు, వాహ నాల అధిక రద్దీ వంటి అంశాలు ప్రమాదా లకు కారణమవు తున్నట్లు గుర్తించి ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులకు క్రింది సూచనలు చేశారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను తక్షణమే సరిచేయడం, ప్రమాదకర మలు పులు, జంక్షన్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ వంటి వేగ నియంత్రణ చర్యలు చేపట్టడంరాత్రి సమ యంలో స్పష్టంగా కనిపించే రిఫ్లెక్టివ్ సైనేజీలు ఏర్పాటు చేయడం,రహదారి భద్రతా మౌలిక వసతులను మరింత మెరుగుపరచడం

ఈ సూచనల అమ లుపై సంబంధిత అధికారులతో నిరంతర ఫాలోఅప్ నిర్వహించి, ప్రమా దాల నివారణకు అవసరమైన చర్యలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, డీఎస్పీకేవి మహేష్ , సిఐ జనార్ధన్ తెలి పారు.జాతీయ రహ దారిపై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ముఖ్యంగా ప్రమాదకర ప్రాంతాల్లో వేగాన్ని నియంత్రించి జాగ్రత్తగా ప్రయాణిం చాలని ప్రయాణి కులకు, వాహన చోదకులకు విజ్ఞప్తి చేశారు.

## నేడు ఎస్ ఏ పిఎస్ జూనియర్ కాలేజీలో... ట్రైనింగ్ కై విద్యార్థుల సెలక్షన్లు.

..... ఏడాది ఉచిత శిక్షణ ఆపై... సొంత కంపెనీలో ఉద్యోగం గ్యారెంటీ.

.... 10,ఇంటర్, డిగ్రీ విద్యార్థులు అర్హులు... ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్న ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ.




**గోరంట్ల ఏప్రిల్ 8 సీమ వార్త.** ప్రముఖ జే కే మైని కంపెనీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ఏడాది పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి అనంతరం సొంత కంపెనీలో శాశ్వతంగా ఉద్యోగాన్ని కల్పించే ఉద్దేశంతో గురువారం గోరంట్ల పట్టణంలోని ఎస్ ఏ పీ ఎస్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎంపిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలోని బెంగళూరు చెందిన ఎన్ టి టి ఎఫ్ టెక్నికల్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏడాది పాటు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం గోరంట్ల మండలంలోని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంసాయన నాసిన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న జే కే మైని కంపెనీ లో శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి ఇంటర్ మరియు డిగ్రీ ఫాస్ట్ ఆర్ ఫెయిల్ విద్యార్థులు ఈ శిక్షణకు 17 నుంచి 24 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు.ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని ఎస్సిపిఎస్ జూనియర్ కళాశాలలో కంపెనీ ఆధ్వర్యంలో ఏడాది పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు విద్యార్థుల సెలక్షన్లు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జన సైనికుని ఫ్యామిలీకి... జనసేన నేతల సాయం.

.... పెడపల్లిలో వేణుగోపాల్ పార్తివ దేహానికి...తోట గంగాధర్ నివాళులు.

**పుట్టపర్తి ఏప్రిల్ 8 సీమ వార్త.**



పుట్టపర్తి మండలంలోని పెడపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు వేణుగోపాల్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుంబ సభ్యులు భార్య శాంత, కుమారుడు పృధ్వి, కుమార్తె హిందు లకు తమ వంతు బాధ్యతగా ఆదుకునేందుకు ముందుకు వచ్చారు స్థానిక మండల జనసేన పార్టీ నాయకులు. ఇందులో భాగంగా బుధవారం పుట్టపర్తి జనసేన నాయకుడు తోట గంగాధర్ పెడపల్లికి చేరుకొని వేణుగోపాల్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో తమ వంతు బాధ్యతగా జనసేన నేత తోట గంగాధర్ రూ, 5 వేలు, స్థానిక పార్టీ నాయకులు శ్యామ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి మరో రూ, 5 వేలు ఆర్థిక సాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ ఫైటర్ మేలవాయి గోవిందరెడ్డి కి... అజాదీక అమృత మహోత్సవం కమిటీ నివాళులు.



**గోరంట్ల ఏప్రిల్ 8 సీమ వార్త.:**స్వాతంత్ర సమరయోధుడు, గాంధేయవాది మేళవాయి గోవిందరెడ్డి మరణం బాధాకరమని అజాదీక అమృత మహోత్సవ గోరంట్ల మండల కమిటీ ఆయనకు నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు సోమశేఖర శర్మ, భక్తవస్థలం తదితరులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళు లు అర్పించినట్లు తెలిపారు. మరణవార్త బాధాకరం. మడకశిర మండలం, మేలవాయి గ్రామంలో నివసిస్తూ దేశసేవకు, సమాజానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు .గోవిందరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము ...



## ఘనంగా శంకరం బాడీ వర్ధంతి వేడుకలు...



**తనకల్లు, ఏప్రిల్ 8 సీమ వార్త న్యూస్...** :అమడగూరు మండలంలోని లోకోజు పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వర్గీయ శంకరంబాడి సుందరాచార్య వారి వర్ధంతి నిర్వహించడం జరిగింది. స్వర్గీయ శంకరంబాడి సుందరాచార్య 1914 ఆగస్టు 10 తిరుపతిలో జన్మించారు. చిన్నతనము నుండి ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. ప్రాచీన సాంప్రదాయాలు పాటించకపోవడంతో ఆయన తండ్రి తరచూ కోపపడేవారు మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతం 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికార గీతంగా ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే పరిమితమైంది. భారతదేశంలో జన్మించిన అనేక మంది కవులు గొప్ప వ్యక్తుల గురించి మా దేశం మా దేశం మహా మంచి దేశం మంచిదిరా మా దేశం మా దేశం అనే గీతంలో ప్రస్తావించడం జరిగింది. తరువాత 1942లో దీనబంధు అనే సినిమాకి మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే గీతం రాశారు. అయినా ఆ సినిమాలో ఈ గీతము వాడుకోలేదు ఈ గీతాన్ని ప్రముఖ గాయని శ్రీమతి టంగుటూరు సూర్య కుమారి గారు గానం చేశారు. 1975లో అది ఆంధ్రప్రదేశ్ గీతంగా ఎంపికైంది ఆయనకు ప్రసన్న కవి సుందరకవి అనే బిరుదులు కూడా ఉన్నాయి. ఈ గీతాన్ని ప్రతిరోజు పాఠశాల ప్రార్థన సమయాలలో ఆలపించడం పరిపాటిగా మారింది. సేవలను స్మరణ చేసుకుంటూ ఈరోజు పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తుదకు 1977 ఏప్రిల్ 8న ఆయన తృదిశ్వాస వదిలారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు శివశంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బందికి ఘన సత్కారం....

**గాండ్లపెంట, ఏప్రిల్ 8 సీమవార్త...**



.బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బందిని సత్కరిస్తున్న అధికారులు

పోలీస్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాల్సిందిగా కదిరి రూరల్ సీఐ నాగేంద్ర సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో దాదాపు ఐదు సంవత్సరాలు పాటు బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై ఇతర పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సిబ్బందికి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సన్మాన సభకు తహసిల్దార్ బాబూరావు, కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ఎంపీడీవో రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ నాగేంద్ర మాట్లాడుతూ ఉన్నతాధికారులు అప్పజెప్పిన పనులను సకాలంలో నిర్వర్తించినప్పుడే సిబ్బంది ఉన్నతాధికారుల మన్ననలు పొందుతారని తెలియజేశారు. అదే విధంగా ఇక్కడ లాగే మీరు వెళ్లిన చోట కూడా సకాలంలో మీకు అప్పజెప్పిన పనులను పూర్తి చేసి అధికారులు, ప్రజల దృష్టిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ రామయ్య, పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, బాలాజీ, మురళి, రవి, అనూష, తదితర పోలీస్ సిబ్బందికి దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సుమతి, ఏఎస్ఐ వెంకటరాముడు, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, సిబ్బంది శ్రీనివాసులు, రవుఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలపై వెళ్లిన కానిస్టేబుల్ లకు సత్కరించిన ఎస్ఐ

**సోమందేపల్లి ఏప్రిల్ 8 సీమ వార్త**




జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన బదిలీలలో భాగంగా సోమందేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు భగవాన్, దిలీప్, మధునాయక్ గారు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో వీరికి వీడ్కోలు నిర్వహించారు. స్థానిక ఎస్ ఐ సుధాకర్ యాదవ్ వారికి రిలీవింగ్ ఆర్డర్స్ అందజేసి వారి సేవలను గుర్తిస్తూ దుశ్శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది మాట్లాడుతూ భగవాన్, దిలీప్, మధునాయక్ గార్లకు తమ విధుల్లో నిబద్ధతతో క్రమశిక్షణతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు. ప్రజలతో మమేకమై సేవలందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఎస్ ఐ మాట్లాడుతూ వారి భవిష్యత్ విధుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుల తోటలను పరిశీలిస్తున్న జర్మనీ శాస్త్రవేత్త

**అమరాపురం ఏప్రిల్ 8 సీమవార్త:**



మండల పరిధిలోని వలస, శివరం గ్రామాల్లో జర్మనీ శాస్త్రవేత్త వాల్టర్, రాష్ట్ర సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సాధన మరియు జిల్లా సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ నవీన్ లు శివరుద్రప్ప ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన వక్క,తమలపాకు, కోకో, మిరియాలు,అరటి తదితర పంటలను మడకశిర డివిజన్ ఇంచార్జ్ రమేష్ సమక్షంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన ఏ గ్రేడ్ మోడల్, పిఎండిఎస్, గడ్డి మోడల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసే పద్ధతులను రైతు శివ రుద్రప్ప వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా అద్భుతంగా రకరకాల మోడల్ లను సాగు చేయడం పట్ల రైతులను అభినందించారు. అదేవిధంగా శివరం నందు చిత్తన్న పొలమును పరిశీలించారు. అదేవిధంగా నీలకంఠాపురం నందు నిర్మలమ్మ సాగు చేసిన వక్క, పిఎండిఎస్ పంటలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎల్ టు శివకుమార్, సిబ్బంది దేవిరమ్మ ,ప్రసన్న, ఎన్ఎఫ్ఐలు అఖిల్ ,కార్తీక్ ,ఆంజనేయులు తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు మృతి పట్ల సంతాపం

**మడకశిర ఏప్రిల్ 8 సీమ వార్త**




మండల పరిధిలోని మెలవాయి గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మెలవాయి గోవిందరెడ్డి బుధవారం వయోభారంతో స్వర్గస్థులైనారు. ఈవిషయం తెలుసుకుని మెలవాయి గ్రామానికి వెళ్లి వారి భూతికకాయానికి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ కుంచిటీగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ , గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి , మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, మల్లేగౌడ్, తిమ్మారెడ్డి రాజశేఖర్ తదితరులు కలిసి నివాళులు అర్పించడం జరిగింది.

GANAREL

గురువారం 9 ఏప్రిల్ 2026

సీమ వార్త తెలుగు దినపత్రిక

# జలధార జల హారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**– ఇరిగేషన్ ఏఈ భార్గవ్**

**అమరాపురం ఏప్రిల్ 8సీమవార్త:** మండల పరిధిలోని బసవనపల్లి, కే శివరం గ్రామపంచాయతీలలో బుధవారం జలధార, జల హారతి కార్యక్రమంపై ఇరిగేషన్ ఏఈ భార్గవ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఏ ప్రాంతాలలో ఫారం ఫండ్ నీటి కుంటలు తదితర కార్యక్రమాల ఏర్పాటు గురించి వివరించడంతోపాటు ప్రతిపాదనలను తయారు చేయడానికి స్థానిక చెరువు నీటి సంఘం మరియు రైతుల ద్వారా వివరాలను సేకరించారు. భూగర్భ జలాన్ని పెంపొందించడానికి ముఖ్యంగా నీటిని ఒడిసి పట్టి నీటి గుంతలను ఏర్పాటు చేస్తే భూగర్భ జలం పెరిగి తాగునీటికి సాగునీటికి అనుకూలంగా ఉంటుందని ఇరిగేషన్ ఏఈ భార్గవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీవో శివన్న మాట్లాడుతూ ఉపాధి హామీకి అనుసంధానం చేసి రాబోవు వంద రోజుల్లో, ఏ ఏ పనులు అయితే గుర్తించి మంజూరుకు పంపించి తక్షణమే మంజూరు పొందిన తర్వాత 80 రోజుల్లో పనులు పూర్తి చేసి భూగర్భ జలం పెంపునకు కృషి చేయాలని వర్షపు ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భజలం పెరగడానికి కృషి చేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈ ఈరన్న టెక్నికల్ అసిస్టెంట్లు సుకూర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు స్థానిక నాయకులు శివకుమార్ చంద్రశేఖర్ పరమేశ్వర్ మోహన్ డీలర్ రంగస్వామి, డీలర్ రంగస్వామి, రాజశేఖర్, చెరువు సంఘం అధ్యక్షులు ఈర మల్లప్ప, సీతారామప్ప, టిడిపి పంచాయతీ కన్వీనర్ చిక్కన్న, రమేష్ మరియు ,సిబ్బంది స్థానిక నాయకులు రైతులు గ్రామసభలో పాల్గొన్నారు.




## మండే ఎండ లో....కూలీలకు నీరు, నీడ తప్పనిసరి..!!

బుక్కపట్నం ఏప్రిల్ 08 సీమ వార్త.



బుక్కపట్నం మండలంలోని బుక్కపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో గల కువ్వకొండ ప్రాంతంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గంగమ్మ మూల ప్రదేశంలో జరుగుతున్న ఖండిత కందకాలు (గా) పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టికను తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పని నాణ్యతను అంచనా వేశారు. అనంతరం కూలీలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉపాధి పనుల వేగం పెరగాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారుఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి పనుల వద్ద కూలీలకు ఖచ్చితంగా నీడ, తాగునీరు మరియు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలి. నిర్దేశించిన లక్ష్యం మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి. క్షేత్రస్థాయిలో పనులు నిబంధనల ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు గరిష్టంగా ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రస్తుత నెలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించింది. ఈ మేరకు ఉపాధి హామీ పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో పనుల వేగాన్ని పెంచాలని , ప్రతిరోజూ పని ప్రదేశాల్లో 77,000 మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని లక్ష్యంగా,నెల ముగిసే సమయానికి మొత్తం 19 లక్షల పని దినాలను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఎంఏ పిడి విజయేంద్ర ప్రసాద్ ,పుట్టపర్తి క్లస్టర్ ఏపీడీ వి. రమేష్ బాబు, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఈసీ మంజునాథ్, ప్లాంటేషన్ సూపర్వైజర్, టీఏలు మరియు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## మన ఖ్యాతిని పెంచేలా... మీ కర్తవ్యం ఉండాలి..!!

పుట్టపర్తి ఏప్రిల్ 8 సీమ వార్త.



పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ ఇన్చార్జి హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని హోంగార్డ్స్ ఈరోజు పరేడ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హోంగార్డ్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో తమిళనాడులో జరగనున్న ఎన్నికల విధులకు వెళ్లే హోంగార్డ్స్ కు అక్కడ ఎలాంటి విధులు నిర్వహించాలి , ఓటర్లతో ఎలా నడుచుకోవాలో అన్న విషయాలపై హోంగార్డ్స్ కి దిశా నిర్దేశం చేశారు. ప్రతి హోంగార్డు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,
ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హోంగార్డ్స్ ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు
ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు..
విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని, పలు మెళకువలు సూచించారు.
అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జ్ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐ కి సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు
అనంతరం దర్బార్ నిర్వహించి హోంగార్డుల సమస్యలు, తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ దృష్టికి తీసికెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారుఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వలి, ప్రదీప్ సింగ్, మరియు హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ విశేష కృషి.

– ధర్మవరం లో ఉచిత కంటి చికిత్స శిబిరం.

– కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి భార్య త్రివేణి.

ధర్మవరం ఏప్రియల్ 08, సీమ వార్త ;



ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకొస్తున్నాయని మంత్రి సతీమణి త్రివేణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్య సేవలు ప్రతి ఇంటికీ చేరాలనే మంత్రి దృఢ సంకల్పం, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఫలితంగానే ధర్మవరం ప్రాంతంలో అత్యాధునిక కంటి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మా ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది అని తెలిపారు. ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి శిబిరాన్ని మంత్రి సతీమణి త్రివేణి ప్రారంభించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎప్పుడూ ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ , అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో కృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈ శిబిరం ఈనెల 8వ తేదీ నుండి 14 వ తేదీ వరకు సాగుతుందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఖర్చు లేకుండా పెద్ద ఆసుపత్రుల స్థాయి వైద్య సేవలను పొందవచ్చని వారు వివరించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి సమగ్ర పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాల నిర్ధారణ, కంటి వ్యాధుల గుర్తింపు, తగిన చికిత్సలు అందించబడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా కంటి శుక్లం ఉన్న రోగులకు ఉచితంగా ఐ ఓ ఎల్ లెన్స్‌తో ఆధునిక పద్ధతిలో శస్త్రచికిత్సలు నిర్వహించబడుతున్నాయని, ఈ ఆపరేషన్లు 12వ తేదీ నుండి 16 వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తూ, మైక్రోస్కోపిక్ స్మాల్ ఇన్సిజన్ విధానంతో సురక్షితమైన శస్త్రచికిత్సలు చేసి, అనంతర సంరక్షణతో పాటు అవసరమైన మందులు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మొదటి రోజున మొత్తం స్క్రీనింగ్ 196, కంటి శుక్లాం ఎంపిక 21 మంది, వీరికి ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. వివిధ దృష్టి లోపాలు ఉన్న 25 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్ కు పంపించడం జరుగుతుందన్నారు. మొత్తము అన్ని వైద్య చికిత్సలు పూర్తి ఉచితమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ డిపిఎం.డిబిసిఎస్, దాసరి ఆనంద అడ్వైసర్ శంకర నేత్రాలయ, భాను ప్రకాష్ రెడ్డి, ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, బిజెపి మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అల్లు అర్జున్ బర్త్ డే

. పెనుకొండ ఏప్రిల్ 8 సీమ వార్త.



పట్టణంలో బుధవారం సినీ హీరో అల్లు అర్జున్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు స్వీట్ తినిపించుకుని అల్లు అర్జున్ జిందాబాద్ అంటూ స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో అభి యాదవ్ సూర్య నారాయణ, మల్లి,శబరి, మురళి తదితర అభోమానులు పాల్గొన్నారు.

## అస్మిత రెడ్డికి అదృష్ట యోగం..!!

-మొదటిపేజీ తరువాయి

వేయని కుయుక్తులు లేవు...ఆడని అపద్ధాలు లేవు..ప్రజలను నమ్మించేందుకు ఆడని నాటకం లేదు..రాజు భద్రంగా ఉండాలంటే రక్షక భటులు బలమైన వాళ్ళు ఉండాలనేది నిజం..ఇప్పటిననాయకులు కూడా సెక్యూర్టీ ఎక్కువగా ఉండాలని కోరుకుంటున్నారు.ప్రస్తుతం లోకేష్ విషయంలో అదే జరుగుతోంది. వచ్చే మే నెలలో లోకేష్ ను ముఖ్యమంత్రిగా గద్దెను ఎక్కించడం ఎంత దాచుకున్నా దాగని నిజం..కాగా రాజకీయంగా ఇంకొంత శక్తిసామర్థ్యాలు పెంచుకుని బలమైన సహచరులు కలిగి ఉండాలనే పట్టుదలతో తండ్రీకొడుకులు ముందుకుసాగుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పాలనాపగ్గాలు పరోక్షంగా లోకేష్ చేతిలో ఉంచి అవసరానుగుణంగా తగు సూచనలు సలహాలు కుమారుడికి అందిస్తున్నారని అమరావతి రాజకీయ వర్గాల సమాచారం..వాస్తవానికి తన తదనంతరం లోకేష్ సహచర మంత్రివర్గం లో చురుకైన వారు..దూకుడుగా ముందుకు సాగేవారు..లోకేష్ ఆజ్ఞను పాటించేవారు ఉండాలనే ఆలోచనతో ప్రస్తుతం ముఖ్యమంత్రి ఉన్నారు. ఇలాంటి ఆలోచనలో భాగంగా దాదాపు లోకేష్ సమమైన ఈడుగల యువకుడైన తాడిపత్రి ఎమ్మెల్యే జేసి.అస్మిత్ రెడ్డి ని సి.ఏం.దృష్టిలో ఉంచుకుని సోమవారం తాడిపత్రి పర్యటన చేసినట్లు తెలుస్తోంది. సహజంగా ముఖ్యమంత్రి ఎవరు చెప్పింది వినే పరిస్థితి ఉండదు..ఎవరైనా నోరుతెరిస్తే తమ్ముళ్ళూ చెప్పింది వినాలి...అంటారు..ఇంకా ఎవరైనా గట్టిగా నోరితీస్తే పోలీసులు అతనెవరో చూడండి అని చెప్పడం అలవాటు.అలాంటి లక్షణాలు గల నాయకులు తమ పార్టీలో ఉండాలి అనుకునే లక్షణం బాబుది..నాయకులు చెప్పింది ప్రజలు వినాలి తప్ప అడ్డదిడ్డంగా ప్రశ్నిస్తే సహించరు. తాడిపత్రి సామ్రాజ్యంలో దశాబ్దాలుగా ఇదే ప్రజాస్వామ్యం అమలులో ఉంది. భవిష్యత్ లో లోకేష్ కు సహ మంత్రిగా తెగింపుగల నాయకుడిగా అస్మిత రెడ్డి సరిపోతాడనే అంచనాకు చంద్రబాబు వచ్చారు.ఈ కారణంగా స్వయంగా ముఖ్యమంత్రి అస్మిత రెడ్డిని వ్యక్తిగతంగా మాట్లాడేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు సమాచారం..ఇదేమైనా త్వరలో చేపట్టే మంత్రివర్గ విస్తరణలో చురుకైన యువకులలో అస్మిత రెడ్డిని ఒకడిగా గుర్తించి మంత్రిమండలిలో స్థానం కల్పించడం ఖాయంగా తెలుస్తోంది.సందర్భం కలసివచ్చిన ప్రతిసారి వైకాపా నేతలను, ఆ పార్టీ విధానాలను నీచంగా తిట్టగలిగే దమ్మున్న నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. విరామం ఇవ్వకుండా ఈ విధంగా వైకాపా ను విమర్శించడం, నిందించడం ద్వారా ఆ పార్టీని ప్రజలు ద్వేషించే స్థితికి తీసుకురావడం చంద్రబాబు వ్యూహం.. ఈ వ్యూహంలో విజయం కోసం అస్మిత రెడ్డి లాంటి నాయకులకు శిబిరంలో తీసుకురావడం జరుగుతుంది. ఈ ప్రయత్నాలలో భాగంగా త్వరలో అస్మిత్ రెడ్డి రాష్ట్రమంత్రులలో ఒకరు కావడం ఖాయంగా కనిపిస్తుంది..

## కోట్ల వైద్యం కంటే... తల్లిపాలే గొప్పవి..!!

అనంతపురం, ఏప్రిల్ 08 :సీమ వార్త





ఎంతో మంది పిల్లల్ని కాపాడుతూ తల్లిపాలు దానం చేస్తున్న ప్రతి మాతృమూర్తికి పాదాభివందనం చేస్తున్నట్లు.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనంత మదర్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సిఎస్ఆర్ ఫండ్స్ దాతలు, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా మదర్ మిల్క్ బ్యాంకును ఎమ్మెల్యే, ఎంపీ పరిశీలించారు. అక్కడ పాలు దానం చేస్తున్న మహిళలకు చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఏడాదిలోనే రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినందుకు అక్కడ సిబ్బందిని, వైద్యుల్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే, ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం సిఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ఫండ్స్ తో ఈ మదర్ బ్యాంక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇది మూడవ మదర్ మిల్క్ అని చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 480 లీటర్లు సేకరించడం మామూలు విషయం కాదన్నారు. అంతే కాకుండా 4వేల మంది పిల్లలకి అందించారన్నారు. ఎంతో మంది చిన్నారుల ప్రాణాలను కాపాడారన్నారు. దీని వలన పిల్లల మరణాలు కూడా తగ్గినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నలుగురికి జన్మనిచ్చిన ఓ మహిళ 5వ కాన్పులో చనిపోయారన్నారు. ఆ బిడ్డ కేవలం 500 గ్రాములు ఉంటే.. ఆ చిన్నారికి ఈ మదర్ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు ఇచ్చి కాపాడారన్నారు. ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా ఇక్కడి నుంచి తల్లిపాలు దానం చేస్తున్నట్లు చెప్పారు. ఇలా తల్లిపాలు దానం చేసే ప్రతి మహిళకు ఏమిచ్చినా.. రుణం తీర్చుకోలేమని ఇది ఇలాంటి అవకాశం రావడం వారికి కూడా పూర్వజన్మ సుకృతం అని అభిప్రాయపడ్డారు. మదర్ మిల్క్ బ్యాంక్ తరహాలోనే బ్లడ్ బ్యాంక్ ను కూడా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. వాటిని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తల్లిపాల కంటే శ్రేయస్కరం మరొకటి లేదన్నారు. కోట్లు విలువ చేసే మందుల కంటే.. తల్లిపాలే దివ్యఔషదం అని అభిప్రాయపడ్డారు. దివ్య ఔషదం లాంటి తల్లిపాల లోటును తీర్చేందుకు ఏడాది క్రితం ఈ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్జాస్ పరిశ్రమ వారు 50 లక్షలు, ఇతర సిఎస్ఆర్ ఫండ్స్ తో పాటు తాను కూడా 10 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో మూడవ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటైన ఈ కేంద్రం తొలి ఏడాదిలోనే అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఎంతోమంది మహిళలు మంచి మనసుతో పాలు దానం చేస్తున్నారన్నారు. ఒక మహిళ 35 లీటర్లు పాలించారంటే ఎంతమందికి ప్రాణం పోశారో ఒకసారి అర్థం చేసుకోవచ్చున్నారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది మహిళలు పాలు దానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ కేంద్రం గురించి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలని మరికొంత మంది చిన్నారులకు ఈ పాలు అందాలని ఎంపీ ఆకాంక్షించారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# ముఖ్యమంత్రి చంద్రబాబు వలనే రాయలసీమకు నీరు అందుతోంది

- నీరు ఉంటేనే అభివృద్ధి సాధ్యం.. నీటిని కాపాడుకుందాం
- బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరులో జలధార-నీటి భద్రత కార్యక్రమం
- త్వరలోనే పీఏబీఆర్ కుడి కాలువ-హంద్రీనీవా కాలువల అనుసంధానమన్న శ్రీరామ్

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 08 సీమవార్త :

నీరు ఎక్కడ ఉంటే అక్కడ వ్యవసాయం మాత్రమే కాదు అభివృద్ధి కూడా కనిపిస్తుందని.. అందుకే ఆ నీటిని మనం జాగ్రత్తగా కాపాడుకుందామని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామంలో జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు టిడిపి నాయకులు, రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జలధార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, ఎంపిడిఓ, జల వనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో చెరువుని ఎలా అభివృద్ధి చేసుకోవాలన్న అంశం గురించి సాగునీటి సంఘాల సభ్యులు, రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో రాయలసీమలో నీటి వనరులు చాలా తక్కువగా ఉండేవని... చెట్ల పెంపకం కూడా తక్కువగా కనిపించేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన నీరు - చెట్టు వంటి కార్యక్రమాలతో కొంతవరకు ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. ఆ తర్వాత హంద్రీనీవా కాలువను పూర్తి చేయడం ద్వారా అనేక ప్రాంతాలకు నీరు అందిందన్నారు. ఇప్పుడు కాస్తయినా నీటి సమస్య తీరిందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలనేనన్నారు. హంద్రీనీవా నీరు మన వరకు చేరాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని.. ఇలాంటి సమయంలో ఆ నీటిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని శ్రీరామ్ సూచించారు. అలాగే వర్షపు నీటిని కూడా మనం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నడిచే నీటిని పరిగెత్తించి... దానిని భూమిలో ఇంకే విధంగా చేసుకోవాలని శ్రీరామ్ సూచించారు. ఒక చెరువుకి, ఒక కాలువకు నీరు చేరాలంటే మార్గమధ్యంలో ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ పనులు చేపట్టాలన్నారు.



ఇందుకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వందరోజుల యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేసినట్లు తెలిపారు. కేవలం చెరువులు మాత్రమే కాకుండా, మన ప్రాంతంలో ఉన్న వాగులు, వంకలు ఇలాంటివన్నిటిని నీరు పారే విధంగా మనం పనులు చేపట్టాలన్నారు. ఇందులో అధికారులతో పాటు సాగునీటి సంఘాలు, రైతులు, ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని శ్రీరామ్ సూచించారు. పీఏబీఆర్ కుడికాలు కింద ఉన్న 49 చెరువులకు నీరు అందించేందుకు హంద్రీనీవా కాలువతో అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అది కూడా మనకు సాకారమైతే చెరువులకు పూర్తిస్థాయిలో నీరు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యార్థిగా ఉండండి: రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సాలి పిలుపు

- ఎస్సీ, ఎస్టి పిహెచ్డి విద్యార్థుల పరిశోధనా శిబిరం

**బళ్లారి, ఏప్రిల్ 9 సీమవార్త:** నేటి కాలంలో, పరిశోధకులలో దీర్ఘకాలిక అధ్యయన లోపం కారణంగా పరిశోధనా పత్రాల నాణ్యత తగ్గుముఖం పడుతోంది. ఈ పరిస్థితిని నివారించేందుకు గాను, విద్యార్థులు మరియు పరిశోధక విద్యార్థులు నిరంతరం అధ్యయనం చేయాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. ఎం. సాలి పిలుపునిచ్చారు.
విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి చెందిన 'డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పరిశోధన మరియు అధ్యయన కేంద్రం', కర్ణాటక ప్రభుత్వ సామాజిక సంక్షేమ శాఖకు చెందిన 'డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పరిశోధన సంస్థ' సంయుక్తంగా నిర్వహించిన, ఎస్సీ/ఎస్టీ పీహెచ్ డి విద్యార్థుల పరిశోధనా శిబిరం ముగింపు వేడుకకు ఆయన ఈ నెల 8వ తేదీన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్షేత్రస్థాయి పరిశోధన సమయంలో సమాచారాన్ని సేకరించేటప్పుడు, సమాచారం అందించే వ్యక్తుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడం పరిశోధకులకు అత్యంత ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శాలు, సిద్ధాంతాలు మరియు ఆలోచనలను ప్రజలకు చేరవేసే బాధ్యతను ఈ అధ్యయన కేంద్రం స్వీకరించాలని కూడా ఆయన సూచించారు.

ఇదే సందర్భంలో, కువెంపు విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు; ఈ కార్యశాలలో ఉపన్యాసాలు ఇవ్వడానికి ఉత్తమ వనరుల వ్యక్తులను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు పాల్గొన్నవారికి ఎంతో విలువైన జ్ఞానాన్ని అందించిన సమన్వయకర్త డాక్టర్ తిప్పేస్వామి కృషి నిజంగా ప్రశంసనీయం. ఈ శిబిరం ద్వారా లభించే అవకాశాలను పాల్గొన్నవారు సద్వినియోగం చేసుకున్నప్పుడే, ఇటువంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయానికి విజయవంతంగా కీర్తిని ఆర్జించిపెట్టగలవని ఆయన అన్నారు. ప్రతి పరిశోధకుడు నిత్యం తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ పరిశోధనా కార్యశాలలో వివిధ జిల్లాల నుండి 65 మందికి పైగా పాల్గొన్నవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, శిబిరంలో పాల్గొన్నవారి కోసం ఒక ఉచిత




కార్యశాలను కూడా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ శిబిరానికి సంబంధించిన నివేదికను పరిశోధకుడు సయ్యద్ అజ్గర్ హుస్సేన్ చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్థిక అధికారులు నాగరాజు, ప్రొఫెసర్ మారన్న, డాక్టర్ శాంతనాయక, డాక్టర్ రాబర్ట్; డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పరిశోధన మరియు అధ్యయన కేంద్రం సమన్వయకర్త ప్రొఫెసర్ తిప్పేస్వామి; సలహా కమిటీ సభ్యుడు డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ చన్నబసప్ప సభికులకు స్వాగతం పలకగా, అధ్యయన కేంద్ర సమన్వయకర్త ప్రొఫెసర్ తిప్పేస్వామి ప్రదర్శన ముగింపులో వందన సమర్పణ చేశారు.

# వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడండి.

- గ్రామాల్లో పర్యటించి నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించండి.
- త్రాగునీటి సమస్యలపై నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లతో పుట్టపర్తి ఎమ్మెల్యే సమీక్ష..

పుట్టపర్తి ఏప్రిల్08 (సీమవార్త బ్యూరో)

గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో అమలవుతున్న త్రాగునీటి సరఫరాపై నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు నీటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు తనకు ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని తక్షణం పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాంటి గ్రామాలు నియోజక వర్గంలో ఎన్ని ఉన్నాయో వాటి వివరాలు ఇవ్వాలని కోరారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో కొత్త బోర్లు వేయడం లేదా ట్యాంకర్ల ద్వారా తక్షణం నీటి సరఫరా చేయాలని సూచించారు. మరి కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం నీటి కొరత ఏర్పడడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వాటికి తక్షణం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అందించి ట్రాన్స్ఫార్మర్లను త్వరగా మరమ్మతులు చేయించి నీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా





నియోజకవర్గంలో అమలవుతున్న సద్దసాయి త్రాగునీటి పథకం అర్థాంతరంగా కొన్ని గ్రామాలకు నీటి సరఫరా ఆగిందని వాటి వివరాలు అందించాలని కోరారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నల్లమాడ ఓడిచెరువు అమడుగురు మండలాలకు సత్య సాయి త్రాగునీటి ప్రాజెక్టు ద్వారా గ్రామాలకు నీరు సరఫరా జరిగేదని ప్రస్తుతం ఎందుకు నీరు సరఫరా కాకుండా అర్ధాంతరంగా నిలిచిపోయాయో వాటిని గుర్తించాలన్నారు. అదేవిధంగా ఒక్క పట్నం కొత్తచెరువు పుట్టపర్తి మండలాలకు సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు ద్వారా ఈ మూడు మండలాల ప్రజలకు నీరు సరఫరా జరిగేదని ప్రస్తుతం ఎందుకు నీటి సరఫరా జరగడం లేదని ఎమ్మెల్యే ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. బుచ్చయ్యగారి పల్లి వద్ద రోడ్డు విస్తరణ పనులు చెప్పినప్పుడు పైపులైను మార్చడం వల్ల నీటి సరఫరా ఆగిపోయిందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు . తక్షణం ఆ సమస్యపై వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఆ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ నెలాఖరు లోపల ఆ పనులు పూర్తి చేసి ప్రజలకు నీటి సరఫరా జరిగేలా చూడాలని ఆర్ అండ్ బి ,
ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా నియోజకవర్గంలో సత్యసాయి త్రాగునీటి పథకం ద్వారా 434 గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని వాటికి పైపులైన్లు సక్రమంగా లేకపోవడం వల్ల నీరు సరఫరా కావడం లేదని వాటిని పూర్తిగా తొలగించి నూతన పైప్ లైన్ వేయాలని ఇంజనీర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం దానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు అందిస్తే ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉందని స్థానిక ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు రాకుండా చూడాలని కోరారు. అలాంటి ఫిర్యాదులు తనకు వచ్చాయంటే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఆర్డబ్ల్యూఎస్ డీఈ గంగాధర్ , ఆరు మండలాల ఏఈలు ,జేఈలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు మేళావాయి గోవింద రెడ్డి కన్నుమూత...

మడకశిర ఏప్రిల్ 8 సీమ వార్త:

స్వాతంత్ర సమరయోధుడు మెలవాయి గోవిందరెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి రఘువీరారెడ్డి,సేవా మందిర్ స్వచ్ఛంద సంస్థల చైర్మన్ కేటి శ్రీధర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. సీనియర్ న్యాయవాదిగా గోవిందరెడ్డి సేవలు అనన్యసామాన్యం- రఘువీరా రెడ్డి.స్వతంత్ర సమరయోధులు మాజీ ఎంపీ శ్రీరామరెడ్డి కుటుంబంతో దశాబ్దాల అనుబంధం కలిగిన మేళావాయి గోవిందరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన సేవామందిర్ స్వచ్ఛంద సంస్థల చైర్మన్ కేటీ శ్రీధర్.అనంతపురం జిల్లా ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది. రఘువీరారెడ్డి ఆవేదన.గోవింద రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రఘువీరా రెడ్డి తెలిపారు.



## తాటిమానుగుంత ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్ దేవేంద్ర నాయక్......





**నంబులపూలకుంట: ఏప్రిల్ 08 (సీమవార్త):** నంబులపులకుంట మండల పరిధిలోని తాటిమానిగుంత గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తహశీల్దార్ దేవేంద్ర నాయక్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలపై ఆరా తీసి, విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు.పిల్లల ఆరోగ్యం మరియు చదువుపై శ్రద్ధగా ఉండాలని, మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల భవనంలో ఉన్న రిపేర్ల అవసరాన్ని గమనించి, సంబంధిత ఉన్నత అధికారులకు నివేదించినట్లు తెలిపారు. ఈ సమస్యను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## జనగణన ప్రచారం: జిల్లా జడ్జి కె.జి. శాంతి స్వీయ జనగణన నమోదు

బళ్లారి, ఏప్రిల్ 9 సీమవార్త:



భారత ప్రభుత్వ ముఖ్యమైన పథకమైన 'జనగణన' చాలా విజయవంతంగా ప్రారంభమైంది. ప్రధాన జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా, జిల్లా న్యాయ సేవల అథారిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్న కె.జి. శాంతి, బుధవారం జిల్లా కోర్టులోని తన కార్యాలయంలో 'స్వీయ జనగణన' నిర్వహించి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.
ఈసారి డిజిటల్ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో, జడ్జిలు జనగణన శాఖ అధికారిక పోర్టల్ ద్వారా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.
దేశాభివృద్ధిలో, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనలో జనగణన చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎలాంటి తప్పుడు సమాచారం ఇవ్వకుండా కచ్చితమైన వివరాలు అందించడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని ఆమె అన్నారు. డిజిటల్ జనగణన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, డేటా కచ్చితత్వాన్ని కూడా పెంచుతుంది. ఆన్‌లైన్‌లో 'స్వీయ జనగణన' నిర్వహించడానికి ప్రజలకు ఒక బహిరంగ అవకాశం ఉంది. జనగణన పనులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని చెప్పారు. ఈలోగా, జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి అయిన రాజేష్ ఎన్. హోసమనే కూడా 'స్వీయ జనగణన' ప్రక్రియలో పాల్గొని సమాచారాన్ని నమోదు చేశారు.

## ధనియాని చెరువు స్వర్ణ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్......

నంబులపూలకుంట: ఏప్రిల్ 08 (సీమవార్త):



నంబులపూలకుంట మండలంలోని ధనియాని చెరువులో ఉన్న స్వర్ణ గ్రామ సచివాలయాన్ని తహశీల్దార్ దేవేంద్ర నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అందుతున్న సేవలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలను ఖచ్చితంగా పాటించాలని డిజిటల్ అసిస్టెంట్‌ను తహశీల్దార్ ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలు అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, ROR మ్యుటేషన్‌లకు సంబంధించిన విధానాలపై దరఖాస్తుదారులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. IVRS కాల్స్ ద్వారా వచ్చే ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు అందిస్తూ, ప్రజల సందేహాలను క్లుప్తంగా చేయాలని సూచించారు.ప్రభుత్వ సేవలు అందించే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దరఖాస్తును సమయానికి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ దేవేంద్ర నాయక్ సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీ ద్వారా కార్యాలయ పనితీరును మరింత మెరుగుపరచాలని ఆయన తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ

- ఏప్రిల్ 10--12 వరకు సిపిఐ జాతీయ నాయకుల పాదయాత్ర

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 8 సీమవార్త:



వి.బి.జి--రామ్‌జీ సవరణ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న సిపిఐ జాతీయ నాయకుల పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న సిపిఐ కార్యాలయంలో సహాయ కార్యదర్శి నరసింహులు, నియోజకవర్గ నాయకులు తిమ్మరాయుడు, బుడెన్, రామదాసు తదితరులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా సవరణలు చేపట్టిందని విమర్శించారు. చట్టానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు భరించగా, తాజా సవరణల ద్వారా కేంద్ర వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్ర వాటాను 40 శాతానికి పెంచడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోటు బడ్జెట్‌తో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఈ విధానం భారంగా మారుతుందని, వ్యవసాయ కూలీలను దెబ్బతీయడానికే ఈ సవరణలు చేశారని ఆరోపించారు. ఈ సవరణలకు నిరసనగా సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణతో పాటు జాతీయ నాయకులు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు చేపట్టనున్న పాదయాత్రలో ప్రజలు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

అమడగూరు ఏప్రిల్ 8 సీమ వార్త



అమడగూరు మండలంలోని, తాసిల్దార్ కార్యాలయం సచివాలయంలోని పలు రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజి,ఆర్,ఎస్) ద్వారా వచ్చిన అర్జీలను మరియు రెవిన్యూ క్లినిక్ నందు వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి సాధించాలి, అని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మ్యుటేషన్లు మరియు ఎఫ్-లైన్ దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు దరఖాస్తుదారులకు స్వయంగా ఫోన్ చేసి, వారి సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.రానున్న మే నెలలో చేపట్టబోయే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.చుక్కల భూముల సమస్యలు మరియు సెక్షన్ 22ఏ కింద ఉన్న ఫైళ్ల ప్రస్తుత స్థితిగతులపై సమీక్షించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులు మరియు సిబ్బంది హాజరుపై ఆరా తీశారు.ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జేసీ మౌర్య భరద్వాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జల వనరుల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం......




**నంబులపూలకుంట:ఏప్రిల్ 08 (సీమవార్త ):**నంబులపూలకుంట మండలంలో జలవనరుల పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో "జలధారా-జలహారతి 100 రోజుల కార్యక్రమం"పై మండల స్థాయి సమావేశం బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో అధికారులు పాల్గొని జలధారా-జలహారతి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. నీటి వనరులను సంరక్షించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా, ప్రభుత్వ సేవలను సులభంగా పొందేందుకు అందరూ తప్పనిసరిగా ~~~ మరియు ~~~ లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌ల ద్వారా జలవనరుల సమాచారం, ప్రభుత్వ పథకాలు మరియు సేవల వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.జలవనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగన్ ను కలిసినసీనియర్ నాయకుడు రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు

అమరాపురం ఏప్రిల్ 8 సీమ వార్త,




మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు బుధవారం తాడేపల్లి లోని వైకాపా కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను, మరియు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అనంతరాజును జగన్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పార్టీ బలోపేతంపై భవిష్యత్తులో తీసుకోవాల్సిన విషయాలపై వివరించినట్లు సమాచారం. మడకశిర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని భవిష్యత్తులో పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అనంతరాజుకు జగన్ సూచించినట్లు సమాచారం. భవిష్యత్తులో పార్టీని పూర్తిస్థాయిలో ప్రజలకు తీసుకెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించినట్లు సమాచారం. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సీనియర్ వైకా నాయకులు న్యాయవాది అశ్వత్ నారాయణ కూడా జగన్ కలిశారు.

## అతివేగంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

లేపాక్షి ఏప్రిల్8 సీమా వార్త :



లేపాక్షి మండలకేంద్రం లోని పిల్లిగుండ్ల కాల నీ వద్ద బుధవారం మధ్యాహ్నం ఓ కారు అతివేగంగా వచ్చిన విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. బెంగళూరు నుంచి లేపాక్షి ఆలయాన్ని సందర్శిం చడానికి భక్తులు కారులో వస్తున్నారు. ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. వెంటనే ఈ సంఘటనను చూసిన స్థానికులు సబ్ స్టేషన్కు సమాచారం అందించి విద్యుత్ ప్రచారాన్ని నిలిపివేయించారు. ఎంతో కారులో ప్రయాణిస్తున్న వారు ఊపిరి పంచుకు న్నారు. కారు ముందు భాగం నుజ్జునుజు కావడం జరిగింది.

# అర్హులైన చేనేత,పవర్ లూమ్ కార్మికులకు ఉచిత కరెంట్ సబ్సిడీ యూనిట్లు.

– తెలుగుదేశం పార్టీ నాయకులు.

ధర్మవరం ఏప్రియల్ 08, సీమ వార్త ;



చేనేతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన చేనేత పవర్ లూమ్ కార్మికులకు ఉచిత కరెంటు సబ్సిడీ యూనిట్లు కూటమి ప్రభుత్వం చేస్తోందని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ,ఎన్డీఏ ప్రభుత్వం చేనేతలకు పవర్లూమ్ కార్మికులకు ఉచిత కరెంటు సబ్సిడీ యూనిట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, రాష్ట్రంలో జోడెద్దుల లాంటి నాయకులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ అత్యంత వేగంగా దేశంలో ఉన్న 29 రాష్ట్రాల కంటే పెట్టుబడుల తేవడంలో దూసుకుపోతుందని తెలిపారు. గతంలో చేనేత కార్మికులకు 100 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీ అదేవిధంగా పవర్లూమ్ కు 200 యూనిట్లు ఉచిత కరెంటు సబ్సిడీ వచ్చేదని ప్రస్తుతం చేనేతలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీతో,పాటు పవర్లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీని ఎన్డీఏ ప్రభుత్వం అందివ్వడం జరుగుతుందని. కావున ప్రతి చేనేత పవర్ లూమ్ కార్మికులు తమ తమ సచివాలయాల్లోకి వెళ్లి కొత్తగా అర్జీ ఇచ్చి ఉచిత కరెంటు సబ్సిడీకి అర్హత పొందాలని,ప్రతి చేనేత , పవర్లూమ్ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రంలో పూర్తిస్థాయిలో విఫలమైందని,వైసీపీ నాయకులు పత్రికా కార్యాలయలపై దాడులు చేయడం చూస్తే ప్రజాస్వామ్యంపై దాడి చేయడంగా భావించాల్సి వస్తోందని తెలిపారు . పత్రికా అధినేతల కార్లపై దాడులను తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయిలో ఖండిస్తుందని నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మట్టికరిపిస్తుందని ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జెండా రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించిన మండల తహశీల్దార్ దేవేంద్ర నాయక్...మండల టిడిపి నాయకులు.....

నంబులపూలకుంట, ఏప్రిల్ 8 (సీమవార్త):



కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు నంబులపూలకుంట మండలం రంగనపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన ఇంటిని తహశీల్దార్ దేవేంద్ర నాయక్, టీడీపీ నాయకులు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో తీవ్ర నష్టాన్ని చవిచూసిన బాధితురాలు లక్ష్మీదేవి కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. ప్రమాదంలో ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు గుర్తించారు.బాధిత కుటుంబానికి తోడుగా నిలుస్తూ సత్యమ్స్ స్వేచ్ఛ చారిటబుల్ ట్రస్ట్ తరఫున లక్ష్మీదేవికి రూ.10,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ దేవేంద్ర నాయక్, మండల టీడీపీ కన్వీనర్ శ్రీరాముల నాయుడు, నరసింహులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున కూడా తగిన సహాయం త్వరితగతిన అందేలా చూస్తామని తహశీల్దార్ దేవేంద్ర నాయక్ భరోసా ఇచ్చారు.అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం, సేవా సంస్థలు ముందుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.

## గొట్లూరు గ్రామంలో 1,149 మంది రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ.. తాసిల్దార్ సురేష్ బాబు



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 08 సీమవార్త :** మండల పరిధిలోని గొట్లూరు గ్రామపంచాయతీలో ప్రభుత్వ, కలెక్టర్ ఆదేశాల మేరకు 1,149 మంది రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలను తహసిల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ రాజముద్ర తో కూడిన, ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు అర్హులైన రైతులకు, రీ సర్వేలో భాగంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ ఈ పట్టాదారు పాసుపుస్తకాలు రైతులు భద్రపరచుకోవాలని, ప్రభుత్వ పథకాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి రైతులందరూ తాసిల్దారుకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోట్లూరు చంద్ర, గోట్లూరు అనిల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, టిడిపి నాయకులు అమరేంద్ర నారాయణస్వామి, వీఆర్వో విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శి గణేష్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జానపద పుస్తకాలను అందజేసిన డాక్టర్ చిగీచెర్ల కృష్ణారెడ్డి.

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 08 సీమవార్త :



హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి తాను రచించిన జానపద పుస్తకాలను ధర్మవరం టూ టౌన్ ఎస్ఐ వీరేష్ కు, పట్టణ బిజెపి జాతీయ నాయకులు అంబటి సతీష్ కుమార్, పట్టణ బిజెపి అధ్యక్షులు జింక చంద్రశేఖర్కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 12వ తేదీన ధర్మవరం మండలంలోని సుబ్బారావు పేట గ్రామంలో జానపద కళాకారుల యువజన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సాంస్కృతిక కార్యక్రమం సందర్భంగా ఈ పుస్తకాలను అందజేసినట్లు వారు తెలిపారు భారతదేశ సంస్కృతికి పల్లెటూర్లు పట్టుకొమ్మలని అటువంటి పల్లెటూర్ల జానపద సంస్కృతి కనుమరుగు కాకూడదనే ఉద్దేశంతో నేటి తరానికి అర్థమయ్యే విధంగా ఈ జానపద పుస్తకాలను తానే స్వయంగా రచించినట్టు కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కవి, రచయిత, జర్నలిస్ట్ ప్రఫుల్ల చంద్ర పాల్గొన్నారు.

## బీజేపీ నేత చిట్టా రమణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సతీమణి.

ధర్మవరం ఏప్రియల్ 08, సీమ వార్త ;



ధర్మవరం పట్టణంలోని చంద్రబాబు నగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, చేనేత చిట్టా రమణ అకాల మరణం పట్ల స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి బిజెపి దివంగత నేత చిట్టా రమణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె, చిట్టా రమణ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చి పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తూ దుఃఖాన్ని పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిట్టా రమణ పార్టీ కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన నిబద్ధత, ప్రజలతో ఆయన కలసికట్టుగా పనిచేసిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కఠిన సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అలాగే, మంత్రి సత్య కుమార్ యాదవ్ వారి కుటుంబం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారని హామీ ఇస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిట్టా రమణ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తి కలగాలని కోరుకున్నామని తెలిపారు .

## గొట్లూరు రహదారిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు -- మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణ స్పందన



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 08 సీమావార్త :

ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. గొట్లూరు గ్రామ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామ ప్రజలు, బీజేపీ నాయకుడు ,సింగిల్ విండో డైరెక్టర్ గొడ్డిటి వెంకటేష్ కలిసి మంత్రి కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ఆ రహదారిపై శివాలయం ఉండడం, అలాగే ఒక ప్రముఖ కార్పొరేట్ పాఠశాల ఉండడం వల్ల నిత్యం భారీగా ప్రజల రద్దీ ఉండటంతో ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నాయని వారు తెలియజేశారు. గతంలో కూడా ఆ ప్రాంతంలో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల, బీజేపీ నాయకుడు గొడ్డిటి వెంకటేష్ విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి ఆర్ ఉ బి (రోడ్లు ఉ భవనాలు) శాఖ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు వేగంగా చర్యలు చేపట్టి, గొట్లూరు గ్రామ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీజేపీ నాయకుడు గొడ్డిటి వెంకటేష్ మంత్రికు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కంప చెట్ల తొలగింపు.



**పెనుకొండ ఏప్రిల్ 8 సీమ వార్త.** మండల పరిధిలోని మావుటూరు చెరువు వద్ద ఏపుగా పెరిగిన కంపచెట్లను బుధవారం సాగునీటి సంఘం అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో కంపచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చెరువు సమీపంలో వరి నాటి దారి లేక చాలా ఇబ్బందులు పడుతుండే వారన్నారు. ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో రూ. 1,88,000లతో కంపచెట్లను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ లక్ష్మీనారాయణ,గోపాల్, ముద్దన్న, మాజీఎంపీటీసీ నరసింహప్ప కూటమి నాయకులు పాల్గొన్నారు.